సెక్షన్లపై పట్టు సాధించాలి: డీజీపీ

హైదరాబాద్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): కొత్తగా వచ్చిన చట్టాల్లోని సెక్షన్లపై పోలీసు అధికారులు పట్టుసాధించాలని డీజీపీ జితేందర్ పిలుపునిచ్చారు. కొత్త క్రిమినల్ చట్టాలు అమలులోకి వచ్చి 3 నెలలైన సందర్భంగా ఎదురవుతున్న ఇబ్బందులు, వాటి పరిష్కారాలపై పోలీసు అకాడమీలో శనివారం ఒకరోజు వర్క్‌షాపు, సమీక్ష నిర్వహించారు. సవాళ్లను అధిగమించేందుకు వర్క్‌షాపు ఎంతో ఉపయోగపడిందని పోలీసు అకాడమీ డైరెక్టర్, డీజీ అభిలాష బిస్ట్ అన్నారు. సమస్యలు, వాటి పరిష్కారాలను సీఐడీ డీజీ శిఖాగోయెల్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలీసులు కచ్చితత్వం పాటించాలని రాజస్థాన్ మాజీ డీజీపీ డీసీ జైన్ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఇంటెలిజెన్స్ డీజీ శివధర్ రెడ్డి, ఏడీజీలు సంజయ్ కుమార్ జైన్, స్టీఫెన్ రవీంద్ర, సీపీ అవినాశ్ మహంతి, ఏసీబీ డైరెక్టర్ తరుణ్ జోషి, నల్సార్ యూనివర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌కు ఎస్సారార్ 50 లక్షల విరాళం

హైదరాబాద్, అక్టోబర్ 5 (నమస్తే తెలంగాణ): వరద బాధితుల సహాయార్థం ఎస్సారార్ అనే రియల్‌ఎస్టేట్ ప్రైవేట్ కంపెనీ రూ. 50 లక్షల విరాళం అందజేసింది. శనివారం కంపెనీ ప్రతినిధులు అల్లూరి శ్రీనివాస్, పరుచూరి మురళీకృష్ణ, కేఎస్ రామారావు, ఎం చంద్రారెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసి చెక్కును అందించారు. వీరిని ముఖ్యమంత్రి అభినందించారు.

ఏపీ బార్డర్ కృష్ణానది నుంచి రాయలసీమ ఎత్తిపోతల పథకానికి అక్రమంగా నీటిని తరలించేందుకు తవ్విన కాల్వ, రాయలసీమ లిఫ్ట్‌కు నీటిని అక్రమంగా తరలించేందుకు కృష్ణానది సమీపంలో ఏర్పాటు చేసిన టన్నెల్

ఏపీ దొంగ దెబ్బ

మొదటిపేజీ తరువాయి...

ప్రతిపాదించిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఎండాకాలంలోనూ రాయలసీమకు నీటిని తరలించాలన్న ఉద్దేశంగా తెలుస్తోంది. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా 111 టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రతిపాదించారు. పంప్‌హౌస్ కోసం ఏకంగా కృష్ణానది తీరప్రాంతంలో లోతైన అప్రోచ్ కాల్వను నిర్మించారు. ఈ కాల్వ ద్వారా 12 సొరంగాల నుంచి సుమారు 300 మీటర్ల దూరంలోని పంప్‌హౌస్‌కు నీళ్లు వెళ్తాయి. అప్రోచ్ కెనాల్ కోసం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ సమీపంలోని సంగమేశ్వర ఆలయం వద్ద మొదలు పెట్టి నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలం పోతులమడుగు గ్రామం వరకు 18 కి.మీ. అప్రోచ్ కెనాల్‌ను నిర్మిస్తున్నది. ఇప్పటికే కృష్ణా నదిలో ఏపీ వైపు ఐదు కిలోమీటర్ల మేర కాల్వ తవ్వకం పూర్తయినట్టు తెలుస్తున్నది.

పోతిరెడ్డిపాడుకు మరో కాల్వ

ఓ వైపు రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని అక్రమంగా నిర్మిస్తూనే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీకి మరో కెనాల్‌ను తవ్వేశారు. ఇప్పటికే పోతిరెడ్డిపాడు వద్ద 15 టీఎంసీల నీటిని తరలించేందుకు తెలుగుగంగ కాల్వను ఏర్పాటు చేయగా.. మద్రాస్‌కు తాగునీరు అందించేందుకు ఉద్దేశించిన ఈ కాల్వ పక్కనే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ సామర్థ్యాన్ని పెంచి 10 గేట్ల ద్వారా మరో 18 వందల క్యూసెక్కుల నీటికి కాల్వ ఏర్పాటు చేసి తరలిస్తున్నది. ఇవి రెండు కాల్వలు ఉండంగానే మరో కాల్వను నది లోపలి నుంచి తవ్వి పోతిరెడ్డిపాడుకు జనవరి చివరి వరకు నీళ్లు అందించేందుకు సిద్ధం చేసింది. కృష్ణా నదిలో నీరు రావడం ప్రారంభమైన నుంచి డిసెంబర్ వరకు పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని యథేచ్ఛగా తరలిస్తున్నది. తాజాగా జనవరి చివరి వరకు పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీకి నీరు అందించే విధంగా మరో కాల్వను సిద్ధం చేయడం గమనార్హం. పోతిరెడ్డిపాడు విస్తరణపై గతంలోనే తెలంగాణ అభ్యంతరాలను వ్యక్తం చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో కూడా అభ్యంతరాలు వ్యక్తం చేసిన అప్పటి వైఎస్ ప్రభుత్వం దీన్ని తుంగలో తొక్కి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను భారీ ఎత్తున విస్తరించింది.

111 టీఎంసీలు తరలించేలా ప్లాన్

కృష్ణా నదికి ఏపీ వైపున హంద్రీనీవా, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు, తెలుగుగంగ కాల్వతోపాటు తాజాగా నిర్మిస్తున్న రాయలసీమ ఎత్తిపోతల పథకానికి 111 టీఎంసీలు గ్రావిటీ ద్వారా తరలించకపోయేందుకు ఈ పథకాన్ని నిర్మిస్తున్నారు. కృష్ణా నదికి ఎగువన మహారాష్ట్ర, కర్ణాటకలో కురిసిన భారీ వర్షాలకు జూన్ రెండో వారం నుంచి వరద మొదలవుతుంది. ఈ సమయంలో ఏపీ తమ వైపు ఉన్న ఎత్తిపోతల పథకాలకు ఎలాంటి సమాచారం లేకుండా నీటి తరలింపు ప్రారంభిస్తున్నది. శ్రీశైలం నిండితే నీటి తరలింపునకు ఢోకా ఉండదు. ఎండాకాలంలో శ్రీశైలం నీటి మట్టం తగ్గుముఖం పడుతుంది. 854 మీటర్ల కనిష్ఠ మట్టానికి చేరినప్పుడు ఈ పథకాలకు నీళ్లు ఆగిపోతాయి. 854 అడుగుల మేర శ్రీశైలంలో డెడ్ స్టోరేజీ ఉన్నప్పటికీ నీళ్లను తోడుకోవచ్చని రాయలసీమ ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేశారు. ఇది పూర్తయితే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో తాగునీటికి ఇబ్బందులు తప్పవు. ఇక నాగార్జునసాగర్‌కు తరలించడం కూడా అసాధ్యమవుతుంది. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించి ఏకంగా న్యాయపోరాటానికి దిగింది.

ఎన్జీటీ ఆదేశాలు తుంగలో తొక్కి..

పర్యావరణ అనుమతులు లేనిది రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టొద్దని 2021 ఏడాది డిసెంబర్ 17న ఎన్జీటీ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుతో కొన్ని రోజులు పని ఆపిన ఏపీ ప్రభుత్వం.. ఆ తర్వాత నిరాటకంగా కొనసాగిస్తున్నది. ఎన్జీటీ తీర్పు నాటికి 14శాతం పనులు మాత్రమే పూర్తయితే.. 2024 మార్చి, ఏప్రిల్ వరకు దాదాపు 87 శాతం పనులు పూర్తి కావడం గమనార్హం. తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలతో ఎన్జీటీ ఒక కమిటీని నియమించింది. పర్యావరణ అటవీ అనుమతులు లేనిదే నిర్మించినందుకు రూ. 2.65 కోట్ల ఫెనాల్టీ ఇవ్వాలని కమిటీ ప్రతిపాదించింది. అంతేకాకుండా పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ అనుమతులతో పాటు ఇతర స్టాట్యూరీ పోస్ట్ ఫాక్టో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించింది.

బాబు కోసం రేవంత్ సైలెంట్..

ఇటు తెలంగాణలో అటు ఏపీలోనూ ప్రభుత్వాలు మారడంతో రాయలసీమ ఎత్తిపోతల పథకానికి ఇక అడ్డూ.. అదుపు ఉండదని భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు పగ్గాలు చేపట్టడంతో తెలంగాణ సీఎం రేవంత్ ఈ ప్రాజెక్టుకు అభ్యంతరాలు పెట్టకపోవచ్చన్న ఊహాగానాలు మొదలయ్యాయి. దీనికి బలం చేకూరుస్తూ సొంత జిల్లాలోని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కకు పెట్టి పనులను ఎక్కడికి అక్కడే నిలిపివేసి.. బడ్జెట్లో చిల్లిగవ్వ కేటాయించకుండా చూడటం వెనుక ఉద్దేశం ఇదేనని అంటున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకంపై పెద్దగా ఫోకస్ పెట్టకపోవచ్చని భావిస్తున్నారు. తన గురువు చంద్రబాబు కోసం శిష్యుడైన రేవంత్ తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.

తొమ్మిది నెలలుగా మందుల్లేవు

తొమ్మిది నెలలుగా పశువుల దవాఖానలో మందులు లేవంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడులోని ప్రభుత్వ పశువైద్యశాలకు శనివారం కొంతమంది రైతులు మూగజీవాల చికిత్స కోసం వచ్చారు. దవాఖానలో మందులు లేవని, మెడికల్‌షాప్‌నకు వెళ్లి తీసుకురావాలని సిబ్బంది చెప్పారు. ఆగ్రహం వ్యక్తంచేసిన వారు దవాఖానలో పశువులు కట్టేసి నిరసన తెలిపారు. ఎప్పుడు వచ్చినా మందులు లేవంటున్నారని రైతులు మండిపడ్డారు. 'మాకు మందులు సరఫరా కావడం లేదు. అధికారులకు చెప్పినా పురోగతి లేదు.' అని అటెండర్ తెలిపాడు. వారం రోజుల్లో మందులు సరఫరా చేస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. - మానవపాడు

మద్దెలబండ సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ధర్నా



రెండ్రోజులుగా పంటలకు, గ్రామానికి కరెంట్ సక్రమంగా సరఫరా కావడంలేదంటూ రైతన్నలు ఆగ్రహం వ్యక్తంచేశారు. జోగుళాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం అడవి రావుల చెర్వు గ్రామానికి చెందిన రైతులు శనివారం మద్దెలబండ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. – మల్దకల్

జీతాల కోసం జీపీ వర్కర్ల నిరసన

ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం మంచిర్యాల జిల్లా నెన్నెల గ్రామ పంచాయతీ వర్కర్లు ఆందోళన చేపట్టారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఐదు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, పండుగ పూట పస్తులు ఉంచుతారా? అని ప్రశ్నించారు. - నెన్నెల

గురుకుల ఏడీపై వేటు వెనుక మర్మమేంటి ?

- బదిలీలు, పదోన్నతుల్లో గోల్‌మాలే కారణమా..!

హైదరాబాద్, అక్టోబర్5 (నమస్తే తెలంగాణ): సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థ సొసైటీ అడిషనల్ సెక్రటరీ హన్మంత్‌నాయక్‌ను ప్రభుత్వం ఉన్నపళంగా తప్పించడం సర్వత్రా చర్చనీయాంశమైంది. వాస్తవంగా ఎస్సీ అభివృద్ధిశాఖ హన్మంత్‌నాయక్ పేరెంటల్ డిపార్ట్‌మెంట్ కాగా, ఎస్సీ గురుకుల సొసైటీలో అడిషనల్ సెక్రటరీగా విధులను నిర్వర్తిస్తున్నారు. సొసైటీ కీలక విభాగాలన్నీ ఆయన పర్యవేక్షణ కిందనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో సొసైటీలో జరిగిన బదిలీలు, పదోన్నతులు అనేక వివాదాలకు తెరలేపింది. సొసైటీ టీచర్లు ఏకంగా ప్రజాభవన్ వద్దకు వెళ్లి ధర్నాలకు దిగారు. సొసైటీ ఉద్యోగులే కాదు ఏడీ హన్మంతనాయక్‌పై మాదిగ, మాల, లంబాడ వర్గాలకు చెందిన పలు సంఘాల నేతలు కూడా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారని తెలుస్తున్నది. సొసైటీలోని కొందరు ఉద్యోగులు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హన్మంతునాయక్ అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని, ఆయనపై ఏసీబీ కేసు పెట్టాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్టు సమాచారం. ఆ ఫిర్యాదులను ఉన్నతాధికారులు సీరియస్‌గా తీసుకుని లోతుగా విచారణ చేస్తున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. ఈ నేపథ్యంలోనే ఉన్నపళంగా వేటు వేసి, పోస్టింగ్ ఇవ్వలేదని సొసైటీ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఎస్సీ వర్గీకరణ దాకా డీఎస్సీ నిలిపేయాలి

- వర్గీకరణ అమలును అడ్డుకుంటున్నదెవరు?
- రెండు నెలలైనా అమలు కానీ సీఎం హామీ
- బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్

మాట్లాడుతున్న ఎర్రోళ్ల శ్రీనివాస్

హైదరాబాద్, అక్టోబరు 5 (నమస్తే తెలంగాణ): ఎస్సీ వర్గీకరణ అమలయ్యేదాకా డీఎస్సీ నియామకాలను నిలిపివేయాలని బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరీణపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చినా అమలును అడ్డుకుంటున్నది ఎవరు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తీర్పు అమలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. సుప్రీంతీర్పును వెంటనే అమలు చేస్తామని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించి కూడా రెండు నెలలవుతున్నా, మళ్లీ కమిటీలంటూ సాగదీస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వర్గీకరణపై ఎవరి ప్రయోజనాలు, ప్రలోభాలకు లోంగుతున్నారంటూ సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై కాంగ్రెస్ మాదిగ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఏంచేస్తున్నారని, ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి చేయడంలేదని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ పథకాలను కొనసాగించాలి

ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయడంలేదని విమర్శించారు. ఎస్సీలకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10 లక్షల దళితబంధు ఇచ్చిందని, వైన్ షాపు టెండర్లలో 10 శాతం రిజర్వేషన్ కల్పించిందని, నీటిపారుదల శాఖ టెండర్లలో కోటి వరకు ఈఎండీ లేకుండా 21 శాతం టెండర్లు ఇచ్చేలా ఉత్తర్వులు ఇచ్చి అమలు చేసిందని తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ నేతు బొమ్మెర రామ్మూర్తి, చందు, అంజన్న, రవి, రజనీ పాల్గొన్నారు.

ముగ్గురు రైతుల విషాదాంతం

మొదటిపేజీ తరువాయి...

భూమిలో రెండు బోర్లు, బావి తవ్వేందుకు అప్పులు తెచ్చాడు. పంటలు సరిగ్గా పండక, సుమారు రూ.8 లక్షల వరకు అప్పు చేశాడు. ఆ మొత్తాన్ని తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. శనివారం పొలంలోనే పురుగుల మందు తాగాడు. అక్కడికి వచ్చిన రాజు భార్య సరిత అపస్మారక స్థితిలో ఉన్న భర్తను చూసి స్థానికుల సహాయంతో ఎంజీఎం దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినటుట్టు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సిరిపురం ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు.

తిరుమలగిరిలో కౌలు రైతు..

కాగా హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన కాట్రేవుల సాంబమూర్తి (28) ఎనిమిది ఎకరాలను ఆరేళ్లుగా కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు ఎక్కువయ్యాయి. అదే సమయంలో సరైన దిగుబడి లేకపోవడంతో సుమారు రూ.ఆరు లక్షలు అప్పయింది. ఈ అప్పు తీర్చే మార్గం లేక మానసికంగా బాధపడుతూ ఈ నెల 3న పత్తి చేను వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి

కేతావత్ సోమ్లానాయక్ (ఫైల్)

భార్యకు ఫోన్ చేసి చెప్పాడు. వెంటనే ఆమె స్థానికులతో కలిసి వెళ్లి చూడగా స్పృహ కోల్పోయి కింద పడి ఉన్నాడు. వెంటనే ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతు ఉసురుతీసిన 'రుణమాఫీ'

రుణమాఫీ కాలేదన్న దిగులుతో పాలమూరు జిల్లాలో ఓ రైతు గుండె ఆగింది. బాధిత కుటుంబ సభ్యుల కథనం మేరకు.. మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం ఊరంచుతండాకు చెందిన కేతావత్ సోమ్లానాయక్ (59) కొన్నేండ్ల కిందట నవాబ్‌పేట ఎస్బీఐలో రూ.83 వేల పంట రుణం తీసుకున్నాడు. రూ.లక్షలోపే ఉన్నా ప్రభుత్వం ఇటీవల చేపట్టిన రుణమాఫీలో సోమ్లానాయక్‌కు మాఫీ కాలేదు. దీంతో బ్యాంకు, వ్యవసాయ కార్యాలయాల చుట్టూ నిత్యం ప్రదక్షిణలు చేశాడు. బ్యాంకుకు వెళ్తే వ్యవసాయ అధికారుల వద్దకు వెళ్లాలని, అక్కడికి వెళ్తే బ్యాంకుకు వెళ్లాలంటూ ఎవరికి వారు తప్పించుకునే ప్రయత్నం చేశారే తప్పా అతడి సమస్యను పరిష్కరించలేదు. రెండు శాఖల అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో మధనపడిన ఆయన శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. వ్యవసాయ అధికారుల వెబ్‌సైట్‌లో స్టేటస్ చూస్తే.. ఆధార్, రుణఖాతాలో పేర్లు సరిపోలకపోవడంతో రుణమాఫీ కాలేదని తేలింది. అధికారుల తప్పిదం వల్లే పేరులో తప్పులు దొర్లినట్టు స్పష్టమవుతున్నది. ఈ విషయమై ఏవో కృష్ణకిశోర్‌ను వివరణ కోరగా పేరు మ్యాచ్ కాకపోవడంతోనే మాఫీ కాలేదని తెలిపారు. బ్యాంక్ మేనేజర్ రవిని వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

కామారెడ్డిలో భారతీయ కిసాన్ సంఘ్ నిర్వహించిన మహాసభలో వరంగల్ డిక్లరేషన్ అమలు చేయాలని ముక్తకంఠంతో నినదిస్తున్న రైతులు

రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలి

మిగతా హామీలనూ నెరవేర్చాలి.. భారతీయ కిసాన్ సంఘ్ డిమాండ్

కామారెడ్డి, అక్టోబర్ 5: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకోవాలని భారతీయ కిసాన్ సంఘ్ (బీకేఎస్) డిమాండ్ చేసింది. రుణమాఫీ, రైతుభరోసా, పంటకు రూ.500 బోనస్ సహా వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలన్నింటినీ సంపూర్ణంగా అమలు చేయాల్సిందేనని స్పష్టంచేసింది. కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం బీకేఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర మహాసభలకు రైతులు భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా బీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి మోహిన్ మోహన్ మిశ్రా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పాల కల్తీని అరికట్టి, పెండింగ్‌లో ఉన్న పాడి రైతుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని అన్నారు. వ్యవసాయ సంబంధిత ధాన్యాలు, వంట నూనెల కల్తీని అరికట్టాలని, జంతు కొవ్వులతో తయారు చేస్తున్న వంట నూనెలను నియంత్రించాలని, కాంగ్రెస్ వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా వరి సహా అన్ని పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439
రెడ్డి స్పెషల్

వధువు కావలెను

★రెడ్డి:29 Yrs, 5'11", BE, MS, Sr. Software, USA (Texas), H1B, 150K PA, 20 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★రెడ్డి:29 Yrs, 5'10", B.Tech, MS, Software, Australia, (PR Holder) 110K PA, 20 Cr ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★రెడ్డి:28 Yrs, 6 Ft, MBBS, MS, (Ortho) Doctor, 5 Lakhs P/M, 40 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★రెడ్డి:29 Yrs, 5'10", B.Tech, (MBA UK), Sr. Software, Bangalore, 40 Lakhs P/A, 30 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★రెడ్డి:30 Yrs, 5'8", B.Tech, MS, CANADA, Software, 100K PA, 10 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444

★రెడ్డి:27 Yrs, 5'8", M.Tech (IIT), Sr. Design Engg., 27 Lakhs P/A గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★రెడ్డి:36 Yrs, 6 Ft, B.Tech, Software, Hyd, 30 Lakhs P/A, 15 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★రెడ్డి:35 Yrs, 5'9", B.Tech, MS, Data Analyst, USA, 130K PA, 15 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★రెడ్డి-(2nd Match): 35, 5'8", B.Tech (IIT), Central Govt. Job, 15 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★రెడ్డి (2nd Match): 33 Yrs, 5'11", B.Tech, SWE, Hyd, 22 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444

వరుడు కావలెను

★రెడ్డి:28 Yrs, 5'6", B.Tech, MS, Software, USA, 200K P/A, Full Time Job, 10 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★రెడ్డి:28 Yrs, 5'4", BE, MBA, (IIM), Manager, 30 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599

★రెడ్డి:26 Yrs, 5'4", MBBS MS (2nd), 30 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★రెడ్డి:27 Yrs, 5'5", B.Tech, MBA, Product Manager, Bangalore, 15 Lakhs P/A,10 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★రెడ్డి:30 Yrs, 5'7", B.Tech, MS, Data Processing Engg. USA, 200K P/A, (Green Card), 40 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444

★రెడ్డి:27 Yrs, 5'6", B.Pharmacy MS,Software, Australia, 110K PA గల Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888

★రెడ్డి:28 Yrs, 5'5", MBBS, MD, Doctor, 2 Lakhs P/M గల Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229

★రెడ్డి:27 Yrs, 5'4", B.Tech, MS, UK, SWE, 100K P/A (UK) గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999

★రెడ్డి-(IInd Match): 36 Yrs, 5'4", MS, USA, Govt. Employee, 65 K PA గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★రెడ్డి-(IInd Match): 30 Yrs, 5'3", B.Tech, Job, 40,000/- PM గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444

వధువు కావలెను

పేరు: శ్రీనివాస్, వయస్సు: 30 సంవత్సరములు, వృత్తి: టిఫిన్ మాస్టర్. మంచి జీతం కలదు. సొంత ఇల్లు లేదు. Next Year వరకు తీసుకుంటాము. కుల, కట్న ప్రసక్తి లేదు. చదువు కూడా అవసరం లేదు. పద్దతి గల మంచి వధువు కోసం చూస్తున్నాము. మరిన్ని వివరాల కొరకు.
సంప్ర: 9908194668

కళ్యాణ వేదిక

★NMS మ్యారేజ్ బ్యూరో అన్ని కులాల వారికి పెండ్లి సంబంధాలు చూడబడును. బన్సీలాల్‌పేట్, సికింద్రాబాద్. సంప్రదించండి: ఎన్. మాధవి- 7075679188, 9885855644.

వరుడు కావలెను

★రెండో పెళ్ళి: 59y&58y&56y&55y&53y&52y&50y& 49y&47y&46y&44y&43y&41y&40y&38y&37y & 35y&33y&31y&30y&28y&27y&25y&24y/" "మా సేవ" (Since1998):PH/WA:9291503949.

4 లైన్ల ప్రకటనకు 500/- (+GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
98480 77857